# శిల్పి

**ఆదూరి వెంకట సీతారామ మూర్తి**



## ఈవారం ఆణిముత్యం

ప్రియదత్త పాఠకులకు, మామూలు కథలతోబాటు వారం, వారం నాటి-నేటి మేటి రచయితల కథ ఒక్కొక్కటిగా అందించ సంకల్పించాము. కథా రచన పట్ల అవగాహన పెంపొందించుకునే వారికి, కథా రచయితగా రాణించాలని ప్రయత్నించేవారికి ఈ కథలు మార్గదర్శకంగా, శిక్షణా పరికంగా ఉపయోగించగలవు.

ఈ వారం ప్రముఖ కథా రచయిత ఆదూరి వెంకట సీతారామ మూర్తి రచన 'శిల్పి' యువ మాసపత్రికలో 1981 చక్రపాణి అవార్డు పొందినది.

-ఎడిటర్

**సంచీ చేత్తో పట్టుకుని తండ్రి వెనుక నడుస్తున్నాడు గణపతి. మోకాళ్ళ వరకు జారిన వదులైన నిక్కరూ, బొత్తాములు లేని చొక్కా చెరిగిపోయిన ముఖాని కందాన్నిచ్చే క్రాఫింగూ, స్ఫుటంగా తేలిన ముక్కూ, పరిశీలనగా తీక్షణంగా చూసే చురుకైన కళ్ళూ.**

**గణపతి కాళ్ళు నడక దారిమీదే వున్నా ఆ ఆలోచనలు మాత్రం ఎక్కడో వున్నాయి. దృష్టి మరెక్కడో పరుగులిడుతూ ఉంది.**

అప్పటికింకా ఎండ ముదరలేదు. కోనేటి ఒడ్డున బిందెల చప్పుళ్ళూ, కడియాల గలగలలూ ఇంకా పల్చబడలేదు.

"ఏమిటి బాబూరావ్, నీ కొడుకుని అప్పుడే సనిలో పెట్టేసేవేమిటి? తెలివైనవాడే. చదివించలేకపోయావూ?"

పంతులుగారి పలకరింపుకు ఆగి, చేతులు నలుపుకుంటూ తలొంచుకున్నాడు బాబూరావు. తండ్రి వంకా, పంతులుగారి వంకా ఆశగా చూశాడు గణపతి.

"ఏం చదువులు బాబయ్యా, మీకు తెలీందే ముందీ? మనూరి బళ్ళో వున్నంతవరకూ చదివేడు. ఆనక చదవాలంటే వూరి విడిచి వెళ్ళాల. అయినా యీడు చదివేంజెయ్యాలయ్యా. మున్సబుగారబ్బాయిని చూస్తున్నాంగా, కాలేజీ సదువు సదివీ సేతులు ముడుచుకుని కూచున్నాడు. మాకీ వృత్తివిద్య చాలు లేయ్యా"

తండ్రి మాటలకు దిగులుపడి తలొంచుకున్నాడు గణపతి. చదువుకుంటే బాగుండునని వుంది. కానీ తండ్రి మాటకెదురు చెప్పలేదు.

"నువ్వన్నదీ నిజమేలే. వృత్తివిద్యనొదిలి చదువుకున్నా పనులు దొరుకుతాయన్న ఆశలేం కనుచూపు మేరలో లేవు. పోన్లే రాణించాలంటే ఎందులో రాణించలేడూ" అంటూ వెళ్ళిపోయారు పంతులుగారు.

ఆయన కూడా తండ్రి అభిప్రాయాన్నే సమర్థించడం గణపతికి ఆశ్చర్యమనిపించింది.

గణపతి తండ్రి బాబూరావుకి టింబర్ డిపోలో పని. పెద్దపెద్ద దుంగల్ని కొలతల ప్రకారం కొయ్యడం, పెద్ద కమ్మల్ని వేరుచేసి రద్దు ముక్కలతో మేజాలూ, బల్లలూ, మంచాలూ

మొదలైన వస్తువులు చెయ్యడం. ఈ పనికి అతనికి ముట్టేది నెలకి ఏ నూట యాభయ్యో! దానికోసం రోజూ మూడు మైళ్ళ దూరం వచ్చి పోతుంటాడు.

బాబూరావుకి ఆ పని మొదట్లో లాభసాటిగా కనిపించలేదు. అయినా క్రమేణా అలవాటయి అదే బాగుందనుకున్నాడు. అయితే తనలాగే మళ్ళీ తన కొడుకు కాకూడదని బాబూరావు చాలాసార్లు అనుకున్నాడు. కానీ లోకం చూసి, బ్రతుకు తెరువు కోసం వృత్తివిద్య తప్పదన్న నిశ్చయానికి రాక తప్పలేదతడు.


తండ్రీ కొడుకులు టింబర్ డిపో చేరేసరికి ఎండ ముదిరింది. తండ్రి పనిలో నిమగ్నమయ్యాక, అక్కడే ముందు రోజు సగం చెక్కి దాచుకున్న కర్రబొమ్మను బయటకు తీశాడు గణపతి.

తండ్రి వెనుక పనిలోకొచ్చిన కొత్తలో అతనికి తండ్రి చేసే పనిలో నేర్చుకునే దానికంటే కాయకష్టమే ఎక్కువ కనిపించేది. తండ్రికి పనిముట్లు అందిస్తూ ఏ పనిముట్టు ఎప్పుడు ఎలా ఉపయోగించేదీ క్షుణ్ణంగా తెలుసుకున్నాడు. ఎంత నేర్చుకున్నా రోజు మొత్తం మీద అతనికెంతో సమయం మిగిలేది. ఏం చేయాలి అని ఆలోచనలోపడ్డ సమయంలో అతనికోరోజు డ్రాయింగు మాష్టారు గుర్తుకొచ్చాడు. తెల్లని గడ్డం, పొడవైన కాళ్ళూ, తెల్లని పంచ, లాల్చీ. బళ్ళో ఆయన చెప్పిన మొదటి బొమ్మ పోస్టుకార్డు. కార్డు ఎలా ఉంటుందో ఎవరికి వారు ఇంటి దగ్గరే వేసుకుని రమ్మన్నారు. రెండోది పాలపిట్ట మూడోది ఏనుగు.. అలా ఎన్నెన్నో.. బొమ్మలు గీయడం నేర్పించారు మాష్టారు. మాష్టారికి తనంటే అభిమానం. తను బొమ్మలు బాగా గీయగలడు. అదీ ఆయన అభిమానానికి కారణం.

ఆ ఆలోచనలోనే ఓ మెరుపు మెరిసింది. అంతే వెంటనే అది కార్యరూపంలో పెట్టాలనుకున్నాడు గణపతి.

పనికిరాని చిన్నచిన్న కర్ర దిమ్మల్ని ఒకచోట చేరవేశాడు. ఆ తర్వాత తీరిక సమయంలో వాటిమీద తన దగ్గరున్న పనిముట్లతో బొమ్మలు చెక్కడం మొదలుపెట్టాడు. మొదట్లో చెక్కిన బొమ్మలు బాగా రాక సంతృప్తినివ్వలేదు. అయినా గణపతి అందుకు నిరుత్సాహపడలేదు. ఏమైనాసరే తనీవిద్యలో ప్రావీణ్యత సంపాదించాలనుకున్నాడు.

## జోహార్లు



విమానంలో ఎగిరి
నయాగరా ముందు
వాలేవు
జలపాతంలా డాలర్లు వెచ్చించిన
నీ కళారాధనకు జోహార్లు!
ఇంటికొచ్చేక
గుమ్మం కడగలేదని పనిపిల్ల
నెలజీతం ఎగ్గొట్టేవు
నీ క్రమ'శిక్ష'ణకూ జోహార్లు!!

-గుడిమెట్ల గోపాలకృష్ణ

తను చేపట్టిన ఏనుగుబొమ్మ ఈ రోజుతో పూర్తవుతుంది. బలమైన నాలుగు కాళ్ళూ, చేటల్లాంటి చెవులూ, తొండమూ, దంతాలూ, తోక.. పొందిగ్గా ఒక మాదిరిగా బాగానే వచ్చింది. ఫర్వాలేదు. ఇంకాస్త శ్రమపడితే అంతకంటే మంచి ఫలితమే రావొచ్చుననిపించింది. ఎలాగైనా దాన్ని పూర్తిచేసి మాష్టారుకి చూపించాలి! ఆ నిశ్చయంతోనే సాయంకాలానికి ఆ బొమ్మ పూర్తిచేసి సంచిలో వేసుకున్నాడు. ఆ సాయంత్రమే మాష్టారింటికి పరుగెత్తుకెళ్ళి చూపించాడు. ఆయన బొమ్మను అటు ఇటు తిప్పి, ఓ చిరునవ్వు నవ్వి, "బావుంది కానీ ఇంకాస్త శ్రద్ధ, పరిశీలనా దృష్టి అవసరం!" అంటూ ఏవేవో సూచనలిచ్చారు. వాటిని శిరసావహించేడు గణపతి.

* * *

"ఫర్వాలేదోయ్ బాబూరావ్. మీ వాడు గొప్ప శిల్పి అవుతాడు" అన్నాడు వెంకటరత్నం.

అతని మాటలకు సిగ్గుపడిపోయి చెక్కుతున్న బొమ్మను అక్కడే వదిలేసి లేచి నిల్చున్నాడు గణపతి.

వెంకటరత్నం ఆ టింబర్ డిపో యజమాని. అతనికి డిపోకాక, పక్కనున్న పట్నంలో ఓ చిన్న ఇల్లు, ఫర్నిచర్ షాపు వున్నాయి. కొత్తగా కట్టే ఇళ్ళకు కావల్సిన దూలాలూ, తలుపులూ వగైరా కలప దగ్గర్నించి, ఇంటికి కావలసిన ఫర్నీచర్ వరకూ అన్నీ అతను సప్లయి చేయగలడు. అతని కింద నలుగురు పని తెలిసిన వడ్రంగులూ, అరుగురు కూలీలూ జీతాలకి వున్నారు.

చేస్తున్న పని ఒక్క క్షణం ఆపి, "ఏదో కుర్ర సన్నాసి బాబూ. తమ మాట చలవవల్ల గొప్పోడైతే అంతే చాలు" అని మళ్ళీ పనిలో మునిగిపోయాడు బాబూరావు.

"ఏదీ చూపించా బొమ్మని" అంటూ గణపతి చెక్కుతున్న ఆ బొమ్మని చేతిలోకి తీసుకుని తేరిపారచూసి, "బాగానే వుందే" అన్నాడు వెంకటరత్నం.

రెండు కొంగలు.. పెద్ద కొంగ చిన్న కొంగ నోటికి చేపనందిస్తోంది.

"ఊహ బాగుంది. పనితనమూ ఫర్వాలేదు" అన్నాడు.

ఆ మెప్పు గణపతికేం ఆనందాన్ని కలిగించలేదు. మాష్టారు బాగుందనాలి. అప్పుడే తనకి ఆనందం, సంతృప్తి.

ఆ రోజే వెంకటరత్నం మెదడులో ఓ మెరుపులాంటి ఆలోచన వచ్చింది. ఆ విషయమై ఒక నిర్ణయానికొచ్చి ఆ సాయంకాలమే బాబూరావుని పిలిచి తన అభిప్రాయం చెప్పాడు. మొదట బాబూరావు నమ్మలేకపోయాడు. తర్వాత ఆనందంతో ఉక్కిరిబిక్కిరయ్యాడు. తన కొడుకు ప్రయోజకుడయ్యాడని అబ్బురపడ్డాడు.

ఆ మర్నాటినుంచే గణపతి తన ప్రయోజకత్వానికి ఫలితం పొందసాగాడు. దుంగలు కోయగా వచ్చే పెద్దపెద్ద రద్దు ముక్కలు మునుపటిలా హోటళ్ళకు వెళ్ళక, గణపతి దగ్గర పోగౌతున్నాయి. వాటిని మలిచి, గణపతి బొమ్మలు చెయ్యాలి. దానికిగాను రోజు కూలి ఒప్పందం.

మొదట గణపతికి ఆనందమనిపించింది. తనకీ సంపాదన ఉంది. ఇక తమ కుటుంబమెప్పుడూ పస్తుండాల్సిన అవసరం లేదు అనుకున్నాడు. ఒప్పందం కుదిరాక తను చేసిన మొదటి బొమ్మ.. అడుగెత్తు ఏనుగు.. తొండమెత్తి ఘీంకరిస్తూ, తన చేతుల మీదుగా ప్రాణాల్ని పోసుకున్నప్పుడు తన శక్తేమిటో తనకు తెలిసొచ్చింది గణపతికి. కానీ, అప్పుడే తను చేసిన వస్తువుల మీద 'నాది' అనే మమకారం కూడా ఏర్పడింది. దాన్ని యజమాని పరం చేసి, కూలిగా వచ్చే మూడో నాలుగో రూపాయలు పట్టుకెళ్ళాలనిపించలేదు. ఏమైనా సరే అది తన సృష్టి. దాన్ని

తనే వుంచేసుకోవాలి. మాష్టారుకి చూపించి, బాగుందంటే అది ఆయనకే బహుమతిగా ఇవ్వాలి అనుకున్నాడు.

కానీ ఆ విషయంలో అతనోడిపోయాడు. ఒప్పందం ప్రకారం తను చెక్కిన బొమ్మకు కూలే గిట్టింది.

తనుపడ్డ శ్రమకది తగిన పరిహారం కాదేమోననిపించింది గణపతికి. ఆ విషయమే నీళ్ళు నిండిన కళ్ళతో అంటే, "ఓరి పిచ్చి నాయనా, ఆ కర్ర యజమానిది. అది మామూలు కర్ర కాదు రోజ్ ఉడ్ అంటారు దాన్ని. చాలా ఖరీదైంది. ఇక నీ కష్ట మంటావా? దానికి కూలి గిట్టనే గిట్టింది. పోతే, నీ చేతిలో పనితనం ఉంది కాబట్టి అంత కంటే మంచివి ఎన్నో నువ్వు చేసుకోగలవు?" అని సర్ది చెప్పాడు తండ్రి.

గణపతి కళ్ళలో నిలిచిన నీటి బిందువులు నేలమీద పడి ఇంకిపోయాయి.

* * *

ఉన్నట్టుండి ఓ రోజు వెంకటరత్నం గణపతిని నెలవారీ పద్ధతిలో పనిలో పెట్టు కుంటున్నట్లు ప్రకటించాడు.

బాబూరావుకి ఆనందం పట్టనలవి కాలేదు.

గణపతి ముఖంలో మాత్రం ఏ భావమూ కనిపించకపోయేసరికి వెంకటరత్నం ఆశ్చర్యపడి, "ఏం నీ కిష్టమేనా?" అనడిగాడు.

తండ్రి ముఖం వంక చూసి, 'ఇష్టమే' అన్నట్టు తలూపాడు గణపతి.

తల తాటించి గణపతి భుజం తట్టి –

"నాకు నువ్వంటే ఎంతో ఇష్టం. అందుకే అలా చేశాను" అంటూ వెళ్ళిపోయాడు వెంకటరత్నం.

అతని మాటల్లో అబద్ధం, అతని చేతల వెనుక స్వార్థం వున్నాయని గణపతికీ, బాబూరావుకీ తెలియకపోయినా, వెంకటరత్నా నికి మాత్రం బాగా తెలుసు. ఎందుకూ పనికిరాదనుకుని వంట చెరుకుగా హోటళ్ళకు పంపే రద్దు కలపలోంచి కూడా తను లాభాన్ని ఆర్జిస్తున్నాడు. ఆ కొయ్య బొమ్మలకి పట్నంలో అంత గిరాకీ వుంటుందని అతనూహించలేదు. ఏదో.. అన్నిటితోపాటు ఇవీ చెల్లకపోతాయా అనుకున్నాడు. కానీ వాటి కోసం కారుల్లోంచి బడాబడా సాబులొస్తారనీ, షిప్పుల్లోంచి దిగిన

## మలైకా భవిష్యత్తు?!



**కొత్తతరం యాంకర్ మలైకా అరోరా అంటే తెలియనివారుండరేమో! అయితే మలైకా యాంకరింగ్ పట్ల ఎం.టీ.వీ. వాళ్ళు అసంతృప్తితో వున్నారని వినికిడి. త్వరలోనే మలైకా అరోరా ఆ ఛానల ప్రోగ్రాం నుంచి తప్పుకోనుందట. అయితే మిగతా ఛానళ్ళ వాళ్ళు మాత్రం మలైకాతో మాటామంతీ మొదలెట్టారని తెలుస్తోంది.**

విదేశీయులు విపరీతమైన మోజు చూపిస్తారనీ అతడు వూహించలేదు. ఐదారు రూపాయలకు తయారైన బొమ్మ పాతిక వరకూ పలుకుతుందని తెలుసుకుని ఆశ్చర్యపోయాడు. అందుకే మట్టిలోంచి మాణిక్యాలను తీయగల గణపతిని స్థిరంగా తనవద్దే వుంచేసుకోవాలను కున్నాడు.

* * *

ఏళ్ళు గడుస్తున్నాయి.

గణపతి ఇప్పుడు పనిలో ఉత్సాహంగానే వున్నాడు. తండ్రి సంపాదనకు తన సంపాదన తోడవటంవల్ల ఇంట్లో అందరూ ఆనందంగానే వుంటున్నారు. అదే అతనికి సంతోషమని పించిన విషయం.

రానాను అతడికి తను చేసే పనిలో దీక్ష ఎక్కువయింది. చేతిలోని కళ కూడా పరిపక్వత చెందింది. అతనిప్పుడు ఏ కర్రముక్కను పట్టు కున్నా సజీవ శిల్పమౌతోంది. ఆ శిల్పంతో గణపతికున్న బంధమంతా తండ్రీ కూతుళ్ళ మధ్య నున్న బంధమే.

'అల్లారుముద్దుగా పెంచి, మాటలు నేర్పించి, నడవడికను చక్కదిద్ది, సంస్కార వతిగా చేసి, చివరికి ఓ అయ్య చేతిలో పెట్టడం, అంతే. ఆ అనుబంధమే తనకు మిగిలేది' అనుకునేవాడు గణపతి తను చేసిన బొమ్మలు గుర్తొచ్చినప్పుడల్లా.

ఎగిరే పక్షులూ, చెంగున దూకేజింకలూ, గుండ్రని గోళం మీద నాలుగు కాళ్ళూ పెట్టి సర్కస్ చేసే ఏనుగూ, కడవ నెత్తిన పెట్టుకుంటూ జారిన పైటను సవరించుకునే సుందరీ, కారుణ్యమూ సౌందర్యమూ కలగలిసి మూర్తీభవించిన బుద్ధభగవానుడూ, ప్రళయ కాలంలో నర్తించే పరమశివుడూ.. ఎన్నో. ఎన్నెన్నో బొమ్మలు.. గణపతి చేతుల్లో రూపులు దిద్దుకుని ప్రాణాలు పోసుకున్నాయి.

ఆ రోజు...

ఆ వెన్నెల రాత్రి.. అరు బయట పడుకుని చంద్రుడిని చూస్తున్న గణపతికి పాక లోప ల్నించి తల్లి మాటలు వింతగా వినిపించాయి. పున్నాగ చెట్ల మీంచి వీచిన గాలి ఎందుకో కొత్తగా గిలిగింతలుపెట్టింది.

పెళ్ళి.

తనకు పెళ్ళా?

అతని వూహలు దృశ్యాలై శిల్పాలై ఆకాశం మీద రూపులు దిద్దుకుంటూ అతన్ని ఆనందడోలిక లూగించాయి. ఆ రాత్రి మెదిలిన భావం.. ఆ కళాత్మక హృదయం మీద నిలిచిన ముద్ర.. ఆ మర్నాడే అతని చేతిలో రూపులు దిద్దుకోనారంభించింది.

ఓ అందాల పల్లకితో అపురూపలావణ్య వతి. సిగ్గు తెరలలో ముఖము దించుకుని ఓరకంట చూస్తూ, పల్లకీ మోసే బోయిలలో కూడా ఉత్సాహం. ముందు సన్నాయి మేళం.. వెనుక బంధు జనం.. వింత వింత దుస్తుల్లో ఆకాశంలో దూరంగా ఎగిరే పక్షుల జంట.

ఈ చిత్రాన్ని వెడల్పయిన దళసరి రోజ్ వుడ్ పలకలో అందంగా మలిచాడు. చుట్టూ ఫ్రేంలా అందమైన డిజైను.

ఆ పెళ్ళి పల్లకీ గణపతిలో ఓ అపురూపమైన ఆపేక్షని తెచ్చిపెట్టింది. 'ఆ పెళ్ళి తనదేనా? ఆ పల్లకి తనకోసమేనా' అనిపిం చింది. ఊహకు తగిన రూపాన్నివ్వగల తనలోని శక్తికి అబ్బురపడ్డాడు.

***(మిగతా 58వ పేజీలో చూడండి)***

# (గళ్ల) నుడి కట్టండి!

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| ■ | 1 | 2 | | ■ | 3 | |
| 4 | ■ | | ■ | 5 | | ■ |
| 6 | | | ■ | ■ | ■ | 7 |
| | ■ | ■ | 8 | ■ | 9 | |
| ■ | 10 | 11 | | ■ | ■ | |
| 12 | ■ | | ■ | 13 | 14 | |
| 15 | | | | ■ | | ■ |

**పజిల్ చేరవలసిన తేదీ**

**1-05-2004**

**అన్ని సమాధానాలు సరిగ్గా రాసిన వారిలో లాటరీ పద్ధతిలో ఎంపిక చేసి 5 గురికి రూ. 75/- చొప్పున అందచేస్తాము**

ఈ క్రింది కూపన్ పూర్తిచేసి దీనిని మీ జవాబుతో జతపర్చాలి.

పేరు

............................................................

చిరునామా ...............................................

............................................................

............................................................

పిన్‌కోడ్ : | | | | | | |

Sri Mullapudi Venkatarayudu Memorial Library TANUKU. W.G.Dt. A.P.

## ఆధారాలు:

### అడ్డం

1. కృష్ణుడు
3. వసంతంలో వారం వారం బజారు
5. వసుధలో పాలకు కొరత లేదు
6. కుమారులలో కొంత పోగా చేతిగుడ్డ
9. సగము
10. ఒక సంస్కృత నిఘంటువు
13. నెల
15. ఆరంభంలోకు వున్న పువ్వు

కూర్పు : గుమ్మా ప్రసాదరావు

### నిలువు

2. ఇవి పన్నెండు పంచాంగంలో చూడండి
3. య కారం లోపించినా సంధ్యే
4. ఒక పర్వతము
7. బూరెలకుపయోగించే తీపి ముద్ద
8. కోరిక, దేముడు కూడా ఇస్తాడట
11. ఎటు నుంచి చూసినా శరీరంలోని అడుగు భాగం
12. ఇది ఒక్కొక్కప్పుడు మేకు అవుతుంది
14. సమానం

**7-04-2004 (గళ్ళ) 'నుడి కట్టండి'కి లాటరీ పద్ధతిలో ఎంపికైన విజేతలు**

1. జి. శివరామకృష్ణ, నర్సాపురం
2. వి. అనురాధ, విశాఖపట్నం
3. డి. శ్రీరామమూర్తి, రాజమండ్రి
4. ఎమ్. రామారావు, గుడివాడ
5. జి. మీనాక్షి, కైకలూరు

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| ■ | కా | ర | ము | ■ | వం | త |
| వి | ■ | క్త | ■ | చే | ద | ■ |
| న | య | ము | ■ | ■ | ■ | కా |
| యం | ■ | ■ | మా | ■ | ధ | ర్మి |
| ■ | నా | కి | ని | ■ | ■ | కు |
| ట | ■ | ను | ■ | న | ము | లు |
| పా | న | క | ము | ■ | వ్వ | ■ |

## శిల్పి

(55వ పేజీ తరువాయి)

తీరా అన్ని అలంకరణలూ పూర్తి చెసుకుని పల్లకీ వీధిలోకి నడిచే వేళకు గణపతి కళ్ళలో నీళ్ళు తిరిగాయి. తను అమ్ముడుపోయిన శిల్పి అని గుర్తుకొచ్చి బాధగా కళ్ళు తుడుచుకున్నాడు. సాటిమనిషి మీద చూపాల్సిన మమకారం ఒక ప్రాణం లేని చెక్కబొమ్మ మీద చూపడమేమిటి? చేతిలో ఎంత నేర్పున్నా ఒకరికి తలొగ్గిన తనకు ఇష్టాయిష్టాలేమిటి? అని సమాధానపడ్డాడు.

* * *

వెంకటరత్నం ఒక్కమారు కేన్ చెయిర్లోంచి ముందుకు వంగాడు. తన పేర్న వచ్చిన ఉత్తరంలోని సంగతి తెలుసుకుని అతని గుండె ఆగినంత పనయింది.

యేదాది క్రితం తను ఒక విదేశీయునికి రెట్టింపు ధరకమ్మిన 'పల్లకి'దారు చిత్రానికి బహుమతా? ఆశ్చర్యపోయాడు.

భారతీయ సంప్రదాయం తొణికిసలాడేఆ దారు చిత్రం విదేశీ శిల్ప చిత్రాలతో పోటీపడి గెలిచి ప్రథమస్థానాన్నలంకరించిందనీ, దాన్ని మలచిన భారతీయ శిల్పి శ్రీ వెంకటరత్నానికి నగదు బహుమతి భారత ప్రభుత్వం అందజేస్తుందని.. వార్తను మోసుకొచ్చిన కాగితం అతని చేతిలో రెపరెపలాడి గింజుకుంది.

సరిగ్గా నెల్లాళ్ళ తరువాత –

నిండు సభలో వేదిక మీద పెద్దల మధ్య కూర్చుని ఆనందంతో పరవశిస్తున్న వెంకటరత్నం మనసు ఒక్కమారు గిజగిజలాడింది ఆ వెంటనే అతనిలోని ఆనందమంతా ఒక్క దెబ్బతో ఎగిరిపోయింది. మెడలోని పూదండ చెమట్లతో తడిసిపోయింది. హత్యానేరంలో పట్టుబడి, జైలు నించి తప్పించుకుని పారిపోతున్న నేరస్తుడిలా ఉన్నాడాయన.

దూరంగా ద్వారం దగ్గర గోడనానుకుని నిల్చున్న గణపతి వైపు దొంగలా చూశాడు.

ఈర్ష్యాద్వేషాల కతీతమైన మానవత్వం మూర్తీభవించిన శిల్పిగా కనిపించాడతడు.

సృష్టికి ప్రతిసృష్టి చేసే బ్రహ్మ తేజస్సు అతని కళ్ళలో కనిపించింది.

వెంకటరత్నం కళ్ళలో నీళ్ళు నిలిచాయి.

కసాయి గుండెలో కరుణ!

లేచి, వేదిక దిగి, గణపతి వంక నడిచాడు.

గణపతి చూపులో అమాయకత్వం!

సభలో ఆశ్చర్యం!! *